మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం | 25 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7

## పంట నష్టపోయిన రైతుల వివరాలను గుర్తించాలిః కలెక్టర్



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్25(మనం న్యూస్)ః** పంట నష్టపోయిన రైతుల వివరాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని వేల్పుచర్ల, అడివెంల గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచిన వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాలవర్షాలు వస్తున్నందున కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచి రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. పంట నష్ట పోయిన రైతులను వివరాలను అధికారులు సేకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, ఏవో శశిదర్‌రెడ్డి, ఏఈవో సత్యం, రైతులు పాల్గొన్నారు.

# ప్లీనరీలకు దూరంగా.. అసమ్మతి వర్గాలు.....!







**సూర్యాపేట ఏప్రిల్ 25 మనం న్యూస్ః** భారత రాష్ట్రీయ సమితి ఆవిర్భవ దినోత్సవం నేపథ్యంలో ఆ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు..... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాల వారిగా జరిగిన ప్లీనరీలో కొన్ని చోట్ల అసమ్మతి వాదులు దూరంగా ఉన్నారు.... నకిరేకల్, కోదాడ, సాగర్ సెగ్మెంట్‌లలో జరిగిన ప్లీనరీలో ఆయా ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నాయకులు కనిపించలేదు..... దీంతో ఆయా నియోజకవర్గలలో నాయకుల మధ్య సమన్వయం..... ఎక్కడిది..... అంటు ఆ పార్టీ శ్రేణులే ప్రశ్నించడం గమనార్హం..... నకిరేకల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేషం సమక్షంలో ఒక ప్లీనరీ....... ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఒక ప్లీనరీ నిర్వహించడం జరిగింది..... ఇందులో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేషం ఏర్పాటు చేసిన పార్టీ ప్లీ న రీ కి ..... అదే నియోజకవర్గంలోని కొంతమంది ఎంపిపి, సర్పంచ్ ఎంపిటిసిలు, వార్డు సభ్యులు పలువురు ప్రజా ప్రతినిధులు హజరయ్యారు..... అదే విధంగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిర్వహించిన పార్టీ ప్లీనరీలో అత్యధిక మంది పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధు......ల తో పాటు జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు హజరు కావడం జరిగింది..... దీంతో నియోజకవర్గంలోని ఆ పార్టీ క్యాడర్ రెండుగా చీలడం మరోసారి ప్లీనరీతో బయట పడింది...... అంతేకాకుండా నకిరేకల్ ఎంపిపి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తితో తలెత్తిన వివాదం కారణంగా హజరు కాకపోవడం కొసమెరుపు. దీంతో పాటు కోదాడ సెగ్మెంట్ ప్లీనరీ పట్టణంలోని గుడిగుంట్ల అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ప్లీనరీకి పార్టీ అధిష్టానం నియమించిన సమన్వయ కమిటీ ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్ హజరయ్యారు. అయితే ఈ ప్లీనరీ సమావేశానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనెపల్లి చందర్‌రావు వర్గంలో ముద్ర పడిన కన్మంత్‌రెడ్డి శశిధర్‌రెడ్డి, ఎర్నెని బాబుతో పాటు మోతె, చిలుకూరు, ఎంపిపి, జడ్పీటిసిలు, అనంతగిరి జడ్పీటిసి, మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరిషలు గైహజరైయ్యారు. దీంతో వారి అనుచర వర్గం ప్లీనరీలో పాల్గోనక పోవడంతో మరోసారి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై అసమ్మతి వర్గం బయటపడినట్లైంది...... దీంతోపాటు సాగర్ నియోజకవర్గంలో జరిగిన ప్లీనరీకి ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి వర్గం కార్యక్రమానికి రానట్లు తెలుస్తుంది.... ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవ ర్గాలలో ఉన్న అసమ్మతిని నివారించేందుకు పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది..... లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు ఓటమిల పరిణామాలపై మరింత ప్రభావితం చేస్తాయనటంలో సందేహాం లేదు.....

# అభివృద్ధిలో హుజూర్‌నగర్‌ను ప్రథమస్థానంలో ఉంచుతా

**– 3సంవత్సరాల పాలనలో 100శాతం హామీలు పూర్తి**

**– రూ. 3500కోట్లతో అభివృద్ధి పనులు**

**– అధికారంలోకి వచ్చేది మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే...**



**హుజూర్‌నగర్,ఏప్రిల్25,మనంన్యూస్ః** హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రథమస్థానంలో ఉంచుతానని, ఎమ్మెల్యేగా గెలిచిన 3సంవత్సరాల్లో రూ. 3500కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని పలువార్డుల్లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ ఉత్సవాల్లో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరైనారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ చైర్మన్ సోమ భరత్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను అమలు చేశానన్నారు. అన్ని మండలాల గ్రామ పంచాయితీల్లో అంతర్గత రహదారులు, మౌలిక వసతులు, ఎత్తిపోతల పథకాలు, చెక్‌డ్యాం నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం, ఈఎస్ఐ ఆసుపత్రి, బస్తీదవఖానా, మనఊరు– మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, దళితబంధు 7లో...

# రాష్ట్రం గులాబీమయం గా మారింది

**ప్లీనరీ లో పలు శాఖ అంశాల తీర్మాణం**

**మునుగోడు ప్రజల రుణం తీర్చుకుంటా**

**పార్టీ ఆవిర్భావ వేడుకలు లో ఎమ్మెల్యే కూసుకుంట్ల వ్యాఖ్యలు**



**మునుగోడు ఏప్రిల్ 25 (మనం న్యూస్ ) :** టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సంబరంలో భాగంగా నిర్వహించిన ప్లీనరీతో రాష్ట్రం గులాబీమయంగా మారిందనీ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సభ వేదికల వద్ద పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ లో మమేకం అయినా తెలంగాణ వచ్చే దాకా పోరాడినని తెలిపారు. తెలంగాణ కోసం జైలు కి వెళ్ళినానని గుర్తుకు చేశారు.కెసిఆర్ 2014 మునుగోడు బిడ్డగా నన్ను ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి నన్ను కుటుంబ సభ్యునికి ఆదరించారు. మళ్ళీ 2018 లో పొరపాటున నేను ఓడిపోయిన మీ మధ్యనే ఉన్నానని అన్నారు .ఉప ఎన్నికలో నా వెంట ఉండి నన్ను గెలిపించారు. మీరే నా బలం బలగం నా ప్రాణం ఉన్నంతకాలం మునుగోడు ప్రజల మర్చిపోను మనమంతా కలిసి కెసిఆర్ ను ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం వ్యవసాయ రంగం, సామాజిక భద్రత, మహిళ శ్రేయస్సు, బీసీ సంక్షేమం గిరిజన సంక్షేమం, దళిత సంక్షేమం, విద్య ఉద్యోగం, మైనార్టీ సంక్షేమం, పట్టణ పల్లె ప్రగతి అభివృద్ధి సంక్షేమం పలు అంశాలను ప్లీనరీలో ప్రవేశపెట్టి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, మేకలు మరియు గొర్రెలు కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డోకూరి శ్రీనివాస్ రెడ్డి,మునగాల నారాయణరావు, పల్లె రవికుమార్, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి గౌడ్, మునుగోడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఏరుకొండ శ్రీనివాస్,పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

## – కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** టి ఎస్ ఆర్ టి సి సంస్థ లో యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు వెల్లడించిన తీర్పు.రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు ఆర్టీసీ కార్మికులు, యూనియన్లు ఎంత మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం యూనియన్ల కు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఉద్యోగులు కార్మిక సంఘం హైకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. హైకోర్టు తన తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టి కాయలు వేసింది.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతం లో ఆర్టీసీ ని ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నించిన కెసిఆర్ ప్రభుత్వం.కెసిఆర్ బెదిరింపుల కు ఏమాత్రం భయపడకుండా కార్మికులు చేసిన పోరాటంతో, వారిపై కక్ష తో యూనియన్ల



గుర్తింపును రద్దు చేసిండు..!! యూనియన్ల స్థానం లో డిపో కు ఇద్దరు, ముగ్గురు ఉద్యోగుల ను ప్రతినిధులుగా ఎంపిక చేయడంతో, ఆర్టీసీ లో ఉన్నత ఉద్యోగులు కార్మికుల మీద కర్రపెత్తనం చేస్తున్నారు. ఇప్పటికీ ఆర్టీసీ సంస్థ లో తిష్ట వేసిన ఆంధ్ర ప్రాంత అధికారులు ఉద్యోగులు, కార్మికులను వేధిస్తూ మానసిక ఒత్తిడి కి గురి చేస్తున్నారు. కార్మికుల రాజ్యాంగ బద్ధ హక్కు ను కాల రాస్తు న్నారు. ఇప్పటికైనా కెసిఆర్ తన మొండి వైఖరి ని విడిచిపెట్టి, కోర్టు తీర్పు ను అనుసరించి ఆర్టీసీ సంస్థ లో యూనియన్లను పునరుద్ధరించి వెంటనే ఎన్నికలు జరిపించాలి. ముఖ్యమంత్రి తమ కూతురు ను మాత్రం సింగరేణి సంస్థ లో యూనియన్ నాయకురాలిగా రూపు దిద్దాలని ప్రయత్నిస్తూ నారు.

# మున్సిపాలిటీ కోసం నోముల భగత్ కృషి అనిర్వచనీయమైనది

## – నందికొండ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి భూషరాజుల కృష్ణయ్య

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ ఆదేశానుసరం నాగార్జున సాగర్ నియోజకవర్గ యంగ్ డైనమిక్ ఎం.ఎల్.ఏ అన్న నోముల భగత్ కువూర్ పిలుపు మేరకుబి.ఆర్.యస్ పార్టీ జెండాని ఆవిష్కరించిన నందికొండ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బూష రాజుల కృష్ణయ్య. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ నేటికీ ప్రగతి పదంలో ముందుందని, అభివృద్ధి ఫలాలు నందికొండ మున్సిపాలిటీకి చేరి నోముల భగత్ అన్నకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెడుతున్నాయని అందుకు నోముల భగత్ అన్న చేస్తున్న కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. అందుకు మేము బీఆర్ఎస్ పార్టీ కొరకు విశ్రాంతి లేని పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్(బిన్నీ) , నందికొండ మున్సిపాలిటీ సలహాదారుడు శరత్ రెడ్డి ఒకటో వార్డు కౌన్సిల్ మంగత నాయక్ బి ఆర్ ఎస్. రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి, మద్దుకూరి రాంబాబు,




ఒకటో వార్డ్ అధ్యక్షుడు కండల వెంకటేశ్వర్లు రెండో వార్డ్ అధ్యక్షుడు చంద్రయ్య యాదవ్, మూడవ అధ్యక్షుడు ఊర శ్రీనివాస్, 4 వార్డ్ అధ్యక్షుడు విష్ణుమూర్తి, 5 వ వార్డు అధ్యక్షుడు బండి చెన్నకేశవులు, 6 వ అధ్యక్షుడు చంద్రమౌళి నాయక్, మహిళా అధ్యక్షురాలు మాధవి, విజయలక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మసీదు రాము, సిరికొండ మధు ,శీలం వెంకటయ్య ,నరేందర్ ,సాగర్ రెడ్డి, చాంద్ పాషా, లక్ష్మణ్ నాయక్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి

## – జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

**భువనగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** ఉపాధి హామీ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి కూలి ఎంత వస్తుందని తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు పనిచేసినట్లైతే పూర్తి వేజ్ (కూలి) పొందవచ్చునని, ప్రతి ఉపాధి హామీ వేజ్ సీకర్ కూడా ఆ విధంగా పనిచేస్తే వారికి పూర్తి వేతనం అందుతుందని సూచించారు. పని ప్రదేశంలో మస్టర్ రోల్ ప్రకారం కూలీల హాజరు, పని వద్ద సౌకర్యాలను పరిశీలించారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉపాధిహామీ కూలీల శాతం పెరిగేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో



గ్రామపంచాయతీలు కూలీలకు నీడ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించాలని సూచించారు. అనంతరం వంగపల్లి గ్రామ పంచాయతీ నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ప్రభాకర్ రెడ్డి, ఈ సి ఈ సి బి. రాజశేఖర్, సిహెచ్ వెంకట్నారాయణ, ఫీల్ అసిస్టెంట్ కె సిద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన వందేటి కొండల్ రెడ్డి

**భువనగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పిలుపుమేరకు బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు వందేటి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జెండా ఆవిష్కరించారు.



# పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధం

**అనంతగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** అనంతగిరి మండల కేంద్రంలో పిడుగు పడి గడ్డివాము దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే అనంతగిరి మండల కేంద్రంలో చెందిన మొగరం వీరబాబు ఉదయం నుంచి పొలంలో గడ్డి కట్టి ఒక్కడ చేర్చి ఇంటికి వెళదామని సమయంలో మబ్బులు పెట్టి వర్షం పడుతున్న సమయంలో పిడుగుపాటుకు గురై 60 గడ్డిమోపులు దగ్ధమైనట్లు ఆయన తెలిపారు.



# ఘనంగా వేముల వీరేశం వర్గీయుల బీఆర్ఎస్ జెండా పండుగ

**చిట్యాల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం నాయకత్వంలో చిట్యాల మండలంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించడం జరిగినది బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాటం వెంకటేశం జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, కోతి కృష్ణారెడ్డి, ఎదుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, గోపగో నరసింహ, అంతటి వెంకటేశం, గోలి గణేష్ ,ఏనుగు రఘునారెడ్డి, కాటం సత్తి, చిన్నకాపర్తి ఉప సర్పంచ్ ఆవుల రమేష్, వట్టిమర్తి ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, ఆవుల సుందర్, కొసనం అశోక్, కాటన్ గణేష ,అమ్మ రోజు నవీన్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం నకిరేకల్ లో వేముల వీరేశం గారు నిర్వహించిన ఆత్మీయ సమ్మేలానికి బయలుదేరి వెళ్ళినారు.



# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల సభ

**నకిరేకల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** ఈ రోజు నకిరేకల్ స్థానిక సెంటర్ లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి తరలివచ్చిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు. ర్యాలీగా సభా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి.మొదట పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం తీర్మానాలు, ఆమోదాలతో పండగ వాతావరణంలో సాగిన ప్లీనరీ సభ.ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నకిరేకల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశానుసారం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు... బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వేముల వీరేశం ఆధ్వర్యంలో నియోజక వర్గ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకుల తో నకిరేకల్ పట్టణం, పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణా తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి,అమరవీరుల స్థూపం మరియు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అమరవీరులకు జోహార్లు అర్పించి, అనంతరం ప్లీనరీ తీర్మానాలను ప్రవేశ పెట్టి, ఆమోదించి బలపరుస్తున్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసగించిన మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ పుజార్ల శంభయ్య, ఎంపిటిసిలు,సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**త్రిపురారం, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** ఈరోజు గౌరవ మంత్రివర్యులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం గా గౌరవ శాసనసభ్యులు నోముల భగత్ పిలుపుమేరకు త్రిపురారం మండలం మాటూర్, రాగడప, లచ్చ తండా, పలుగు తండా, గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ శ్రీ ఇస్లావత్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డిసిఎంఎస్ జిల్లా డైరెక్టర్ జయరాం నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బహునుతల నరేందర్, మండల సీనియర్ నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, కలకొండ వెంకటేశ్వర్లు, రేవురి కొండల్, మండల మహిళా అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు నాయక్, ఎంపిటిసి రవి నాయక్, రామ్చంద్ నాయక్, సైదయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, వివిధ విభాగాల అధ్యక్షులు, సోదర సోదరీమణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్ అయిన వ్యక్తికి ఆర్థిక సాయం చేసిన కొండా భాస్కర్



**త్రిపురారం, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామంలోని ఆవాస గ్రామమైన కోమటిగూడెం అల్లంపల్లి శంకర్ జోష్నా కుమారుడు గణేష్ హార్ట్ ఆపరేషన్ జరిగింది ఈ విషయం తెలుసుకొని కొండా భాస్కర్ బాధిత కుటుంబాని పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు ఈ కార్యక్రమం లో మెదరి సైదులు. వార్డ్ మెంబర్ కోటయ్యా, సైదులు, నరేష్, డా లక్ష్మణ్, పరమేష్, గజ్జి శ్రీకాంత్, యాళ్లవుల కృష్ణ, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రిషిత డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్



**కోదాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** కోదాడ పట్టణంలోని స్థానిక సూర్య టాలెంట్ స్కూల్లో రిషిత డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంపు ని ఏర్పాటు చేసినారు. ఈ క్యాంపు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ ,కోదాడ నియోజవర్గ ఎలక్ట్రిక్ మీడియా అధ్యక్షులు రఘులు పాల్గొని ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ రానున్న రోజుల్లో డాన్స్ మాస్టర్ సతీష్ ఎన్నో సమ్మర్ క్యాంపులు పెట్టి మంచి ఆర్టిస్టులను తయారుచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రిక్ మీడియా వాళ్ళు పాల్గొన్నారు.

## ఘనంగా ముస్కు రాంరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు



**అనంతగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** ముస్కు రాంరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు చనుపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి గురవయ్య తెలిపారు మండల పరిధిలోని చనపల్లి గ్రామవాసి ముస్కు రాంరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కుమ్మరి గురవయ్య పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యేలేటి వెంకటేశ్వర రెడ్డి ముస్కు వెంకటరెడ్డి,కృష్ణారెడ్డి,మధుసూదన్ రెడ్డి గరిడేపల్లి సైదులు, కల్వకుంట భిక్షం, మద్ది దన్వంత రెడ్డి, నల్ల నాగిరెడ్డి ,భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ సాధించాలి

### – బీఆర్ఎస్ ప్లీనరీలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



**కోదాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** రానున్న ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పని చేసి బిఆర్ఎస్ పార్టీని గెల్చుకొని,కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ సాధించాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,జిల్లా ఇన్చార్జ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం ఘనంగా నిర్వహించారు.ముందుగా సభా ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పథకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.అదేవిధంగా అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరెన్ని మాట్లాడినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని,మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు. అందరం కూడగట్టుకొని రాబోయే ఎన్నికలను ఎదుర్కోవాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లి,పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధి పై చైతన్యం తేవాలని అన్నారు.ఎన్నికలప్పుడు వచ్చి కనిపించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి మోసపు మాటలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలన్నారు.సీఎం కేసీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని,అలాగే కేంద్రం కూడా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ భారీ విగ్రహాన్ని పెట్టారన్నారు.వారు పాలించే రాష్ట్రాల్లో ఏమి చేయని వారు ఇక్కడకు వచ్చి ఏవేవో మాట్లాడుతున్నారని అన్నారు.ఇటువంటి వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.చిన్న చిన్న విషయాలు పక్కన పెట్టి, ప్రజా క్షేత్రంలో అంతా సమైక్యంగా పని చేయాలని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నియోజకవర్గ ప్రతినిధులకు పిలుపునిచ్చారు.ప్రజా క్షేత్రంలోనే ఆ రెండు పార్టీలను ఎండగట్టాలన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అభివృద్ధి ఎలా వుంది.అంతకు ముందు ఎలా వుందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.ప్లీనరీలో చేసే తీర్మానాలపై గ్రామాల్లో చర్చ జరగాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో తేడాపై ప్రతీ గ్రామంలో చర్చ జరగాలని అన్నారు.గులాబీ సైనికులంతా ఒకే కుటుంబం అని తెలిపారు.మనమంతా కలిసిమెలసి ఉందాంమినీ ఆయన అన్నారు.

మన ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళదామని అన్నారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కు అడ్డుపడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని తిప్పి కొడదమని అన్నారు.అలాగే రకాల పలు అభివృద్ధి,సంక్షేమ అంశాల పై పలువురు నాయకులు ప్రసంగించారు.భారత రాష్ట్ర సమితి పార్టీ కోదాడ నియోజకవర్గం ప్లీనరీ తీర్మానాలునూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలి.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే బీసీ కుల గణన చేపట్టాలి, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.జనాభాలో 50% ఉన్న మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కోదాడ ప్లీనరీ లో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు,జడ్పిటిసిలు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,పట్టణ కౌన్సిలర్లు,మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణకై కార్మికులు ఉద్యమించాలి

### – 137వ మేడేను విజయవంతం చేయండి : సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** కార్మికుల హక్కుల పరిరక్షణ, పెట్టుబడిదారి విధానాన్ని అంతం చేయుటకై కార్మిక వర్గం ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం సిపిఐ యాదగిరిగుట్ట మండల పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముద్రించిన 137వ మే డే కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారానే కార్మిక హక్కులు సాధ్యం అవుతాయని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను వ్యాపారం సులభతరం పేరుతో బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా చేయడం జరిగిందని వీటిని వెంటనే రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యుటీ, బోనస్, పాత పెన్షన్ చట్టాలను అమలు చేయాలని అన్నారు,గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, హమాలి కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని,స్కీం వర్కర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి, లేదా నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలని అయన డిమాండ్ చేశారు. 137వ మే డే సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాలలో జెండా దిమ్మెలకు రంగులు వేసి తోరణాలతో అలంకరించి జెండాలు ఎగురవేసి సభలు సమావేశాలు నిర్వహించి, మే డే ను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్యా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోపగాని రాజు,టాొగా యూనియన్ అధ్యక్షులు గుండు అంజయ్యా, ఆటో యూనియన్ నాయకులు తుమ్మల ఇస్తారి, ఎండీ మన్సూర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న – ఎంబీఎం ట్రస్ట్

**కోదాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం ఈ రక్తదానం వలన ఒకరి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు.కోదాడ పట్టణంలోని లో గల శశి కుమారి హాస్పిటల్ లో మేళ్లచెరువు మండలం యతిరాజపురం తండా గ్రామానికి చెందిన సిద్దెల కొర్రూ నాంచారికి అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు తెలపడంతో ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులైన కొమరబండ గ్రామానికి చెందిన దేవపంగు వినోద్ వారికి బ్లడ్ ఇచ్చినారు.

ఈ సందర్భంగా ఎంబిఎం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఈ రక్తాన్ని డైరెక్ట్ గా పేషెంట్ కి అందించడం జరుగుతుందని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు









**సూర్యాపేట ఏప్రిల్ 25 మనం ప్రతినిధిః** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం నియోజకవర్గాల వారిగా నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈనేపథ్యంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలలో అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఇబ్బందులను ఎదుర్కోన్నామని, నీళ్లు, నిధులు, నియమాకాలలో వివక్షకు గురి అయ్యామని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రజా శ్రేయేస్సే ద్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ ప్లీనరీలో 22 తీర్మాలను ప్రవేశ పెట్టడం జరిగింది.... ఈ కార్యక్రమంలో రాజ్య సభ్య సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, పెన్ పహడ్, చివ్వెంల, ఆత్మకూర్ ఎస్, సూర్యపేట రూరల్ మండలాలకు సంబంధించిన ఎంపిపిలు, జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు మున్సిపల్ కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు. తుంగతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీలో భాగంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తిలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్లీనరీలో పలు అంశాలను తీర్మానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా, మోత్కూర్, అడ్డగూడుర్, తుంగతుర్తి, శాలి గౌరారం, అర్వపెల్లి, నాగారం, మద్దిరాల, నూతనకల్ మండలలోని ఎంపిపిలు, జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, చైర్ పర్సన్‌లతో పాటు పార్టీ ముఖ్య నాయకులు తదితరులుపాల్గోన్నారు.

## ఎస్సీ వర్గీకరణను సాధించుకుందాం



**తిరుమలగిరి ఏప్రిల్ 25 మనం న్యూస్ః** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పార్లమెంట్ ద్వారా చట్టబద్దతను సాధించుకోవడానికి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేద్దామని ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ కందుకురి సోమన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిడాల గ్రామంలో ఆ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మాదిగలతో పాటు ఇతర సామాజిక వర్గాలను కలుపుకుని రాష్ట్రంలో ఎస్సీ ఎబిసిడిల వర్గీకరణ సాధించుకోవడానికి రాజకీయ పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఆ పార్టీ గ్రామస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షుడు దంతాల పల్లి విష్ణు, ఉపాద్యక్షుడు కొమ్ము సురేష్, నాయకులు యాకస్వామి, ఎర్ర స్వామి, పడిశాల చందు, ఈశ్వర్, వెంకటేష్, తరుణ్, పాల్గోన్నారు.

## బోధకాలు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలిః కలెక్టర్



**సూర్యాపేట ఏప్రిల్ 25 మనం ప్రతినిధిః** నీటి నిలువలేకుండా చూసుకోవాలని, సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలిని అమర్చుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోనిమందులవాడలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గోని మాట్లాడారు. పరిశుభ్రతను పాటించి, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. దోమల నివారణతో బోధకాలు, మరెన్నో రకాల వ్యాధులను నివారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యధికారి కోటా చలం, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డాక్టర్‌లు సాహిత, వెంకటరమణ, చంద్రశేఖర్, హరిప్రసాద్, ఎన్ఎంలు, తదితరులు పాల్గోన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్




**సూర్యాపేట ఏప్రిల్ 25 మనం న్యూస్ః** రాత్రి సమయంలో పట్టణంలోని పలు ప్రాంతాలలోని ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ నాగభూషణం తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా, విజయవాడలకు చెందిన అబ్దుల్ మధీన్, షేక్ కరీముద్దీన్ లు పట్టణంలోని గోపాలపురం, జమ్మిగడ్డలలో రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడిన నిందులను మంగళవారం పట్టణ సిఐ రాజశేఖర్ పట్టుకున్నట్లు పేర్కోన్నారు. వారి వద్దనుండి అపాచీ మోటర్ సైకిల్, ఒకటిన్నర తులం బంగారం చైన్, లాకెట్, మూడు తులాల వెండి పట్టీలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. వీటివిలువ సూమారు రూ. 4 లక్షలు ఉంటుందన్నారు. నేరస్తులను కోర్టుకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రైతులను దోచుకున్న వ్యాపారులు



**తిరుమలగిరి, ఏప్రిల్25(మనం న్యూస్)ః** తిరుమలగిరి మార్కెట్‌కు మంగళవారం రోజున సెలవు ఉన్న విషయం తెలియకుండ వచ్చిన రైతులు మార్కెట్ ఎదురుగా బయట వ్యాపారం చేసే వ్యాపారులు రైతులను నిలువు దోపిడి చేశారు. మార్కెట్‌కు సెలవు ఉన్న విషయం తెలియని కొంత మంది రైతులు తమ ట్రాక్టర్లలో వరి ధాన్యం పోసుకొని మార్కెట్ యార్డుకు వచ్చారు. మార్కెట్ బందు ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చేసేది ఏమి లేక కొంత మంది రైతులు కిరాయి ట్రాక్టర్లలో ధాన్యాన్ని పోసుకొచ్చి కొంత మంది రైతులు కిరాయి ట్రాక్టర్లకు అదనపు కిరాయి చెల్లించలేక మార్కెట్ యాడ్ బయట వ్యాపారం చేసే వ్యాపారులను ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆశ్రయించగా ఇదే అదునుగా బావించిన వ్యాపారులు రైతుల ధాన్యాన్ని క్వింటాకు రూ. 1250 నుండి రూ. 1400/-లకు కొనుగోలు చేసి నిలువు దోపిడి చేశారు. మార్కెట్ యార్డులో ప్రతిరోజు క్వింటాకు రూ. 1650 నుండి రూ. 1750లకు వరకు ధర పలికేది. సెలవు సమాచారం తెలియని రైతులు ట్రాక్టర్లలో దాన్యాన్ని పోసుకొచ్చారు. సొంత ట్రాక్టర్లలో తీసుకొచ్చిన రైతులు బుధవారం అమ్ముకోవడానికి ట్రాక్టర్లను రోడ్డు వెంట వరుస క్రమంలో నిలిపారు. కిరాయి ట్రాక్టర్ ఉన్న యాజమానులు ఇబ్బంది పడలేక అదనపు కిరాయి చెల్లించలేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులను దోపిడి చేసే వ్యాపారుల పైన మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## సమ్మర్ క్యాంపు ప్రారంభం



**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 25 మనం న్యూస్ః** పట్టణంలోని బాల్ భవన్‌లో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించినట్లు సూపరిండెంట్ బండి రాధకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు హమీద్, విజయభాను కళా సమితి అధ్యక్షుడు పుల్లయ్య గౌడ్, మాజీ ఎంఈఓ నరసరాజు, సాహితివేత్త రోజా, ఉపాధ్యాయులు బీరవోలు హైమావతి, సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమారాణి, అనిల్, సాయి, వీరయ్య, పద్మ, సంధ్య, వీరేషం, తదితరులు పాల్గోన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్



**ఆత్మకూర్(ఎస్), ఏప్రిల్25(మనం న్యూస్)ః** ఆకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే నివేధిక అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో ఆకాల వర్షానికి పంట నష్టపోయిన ప్రాంతాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వడగండ్లు వర్షాలతో రైతులు నష్టపోయిన పంట వివరాలను మండల స్థాయి అధికారులు నివేధికలను జిల్లా కేంద్రానికి అందజేయాలని తెలిపారు. 33శాతం కంటే ఎక్కువ పంట నష్టపోయిన రైతుల పంట అంచనా వివరాలను త్వరగా అందజేయాలని అధికారులు ఆదేశించారు. పంట నష్ట పోయిన కౌలు రైతుల పేర్లు కూడా అందజేయాలన్నారు. వీరి వెంట తహసిల్దార్ పుష్ప, ఏవో దివ్య, ఆర్ఐ అంజయ్య, ఏఈఓ శివకుమార్ రైతులు ఉన్నారు.

## అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా ర్యాలీ



**తిరుమలగిరి, ఏప్రిల్25(మనం న్యూస్):** అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్ మాట్లాడుతూ 2030వరకు భారతదేశం నుండి మలేరియాను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మలేరియాను హాని కలిగించే ఆడ ఆనలాఫిస్ దోమ మన ఇంటి పరిసరాల్లో స్థావరం ఏరాపటు చేసుకొని రాత్రి పూట మాత్రమే కట్టడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని లార్వా( తోక పురుగులు) లేకుండా పరతి ఒక్కరు చూసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ వాసవి, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



**తిరుమలగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ 4సంవత్సరాలు పూర్తి అయినప్పటికి ప్రభుత్వం ప్రొయిబిషన్ డిక్లేర్ చేయాలని తహసిల్దార్ రమణారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయనందుకు సమ్మె చేయడానికి నోటిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జి. నాగరాజు, యాకూబ్‌రెడ్డి, సరళ, సరిత, రాధిక, కిరణ్, బాబుల్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## టీడీపీ జెండా దిమ్మెకు బీఆర్ఎస్ రంగు.........
### అడ్డుకున్న టీడీపీ నాయకులు

**నడిగూడెం, ఏప్రిల్25(మనం న్యూస్):** బీఆర్ఎస్ ఆగడాలకు రోజులు దగ్గర పడ్డాయని మండల టీడిపి నాయకులు హెచ్చరించారు.మండలంలో వేణుగోపాలపురం గ్రామంలో టీడీపీ జెండా దిమ్మెకు బీఆర్ఎస్ నాయకులు గులాబీ రంగు వేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయాలని ఆదిష్ఠానం ఆదేశాలు జారీ చేయడంతో అప్పటికి అప్పుడు జెండా దిమ్మె నిర్మాణం చేయలేకనో, తెలంగాణ రాష్ట్రములో టీడీపీ పార్టీకి ఆదరణ లేదు అనుకున్నారో ఏమో కాని బీఆర్ఎస్ నాయకులు అత్యుత్సాహంతో టీడీపీ జెండా దిమ్మెకు గులాబీ రంగు వేస్తున్న విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు అడ్డుకోవడం జరిగింది. టీడీపీ పార్టీని అవమానపరిచే విధంగా వ్యవహరించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జరిగిన సంఘటనపై మండల టీడీపీ నాయకులు నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## లేబర్ ఇన్సురెన్స్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి



**పెన్‌పహాడ్, ఏప్రిల్25(మనం న్యూస్):** తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు లేబర్ ఇన్సురెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని అనంతారం లేబర్ ఇన్సురెన్స్ కార్డులను అందజేశారు. లేబర్ ఇన్సూరెన్స్ వాళ్ల ప్రతి సంవత్సరం వైద్య వైద్య ఖర్చులకు రూ. 20వేల రూపాయాలు, ప్రమాద బీమా క్రింద రూ. 30వేల ప్రమాదం కారణంగా అంగవైకల్యం చెందిన వారికి రూ.20వేల రూపాయాల ఆర్ధిక సాయం కార్మికుని వివాహ కనుక రూ. 20వేల రూపాయాలు కూతురి ప్రసవానికి రూ. 30వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందములు, షేక్ మస్తాన్, నెమ్మది నరేష్, కట్ల నాగర్జున, కారింగుల శ్రీనివాస్, షేక్ బైబెల్లి చాంద్, మచ్చ శ్రీను, మచ్చ జగదీష్, పాషా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్25(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం తుంగతుర్తి జరిగిన ప్లినరీ సమావేశానికి తరలివెళ్లారు. ఆయా కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కలలను నేరవేర్చిన ఎమ్మెల్యే సైదిరెడ్డి
### – జర్నలిస్టులకు ఇండ్లస్థలాల పట్టాలు పంపిణీ





**హుజూర్‌నగర్, ఏప్రిల్ 25, మనం న్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా సోమవారం ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో ఇండ్లపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అవసరాల మేరకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అదేవిధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు కొన్ని దశాబ్దాలు పనిచేస్తూ ఇండ్లస్థలాల కోసం పోరాడుతున్నారని గత ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోలేదని ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీల మేరకు హుజూర్‌నగర్‌లో పనిచేస్తున్న అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 140గజాల చొప్పున ఇండ్లస్థల పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఇండ్లస్థలాలు రాని అర్హులైన జర్నలిస్టులు ఇంకా ఎవరైన ఉంటే వారికి కూడా 2వ విడతలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్లస్థల పట్టాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఆర్డీవో వెంకారెడ్డి, తహశీల్దార్ కమలాకర్, జర్నలిస్టులు దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, కామళ్ళ క్రాంతి, ధూళిపాల శ్రీనివాస్, నక్క నరేష్, జానీపాషా, వట్టికూటి మహేష్, బెక్కం శ్రీనివాస్, దుగ్గి విజయ్, త్రిపురం రమేష్‌రెడ్డి, సాముల వెంకట్‌రెడ్డి, నర్సింహరెడ్డి, కమతం నాగార్జున, లింగం మధు, శోభన్‌బాబు, లక్ష్మణ్, తండు వెంకన్న, నరేష్, వీపై వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పీఏసీఎస్ ఛైర్మన్

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్25(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల, జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు బయపడవద్దని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆకాల వర్షాల వలన కలిగిన నష్టం వివరాలను మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లకు వివరించి రైతులకు మేలు చేకూరేలా చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గంగాదరి వెంకటమ్మ, వెంకటయ్య, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, జి. శ్రీనివాస్, వీరారెడ్డి, రైతులు విజ్జిరెడ్డి, వెన్నమళ్ల వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, అవిలయ్య, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.



## మే డేను విజయవంతం చేయాలి
### – సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను

**హుజూర్‌నగర్,ఏప్రిల్25,మనంన్యూస్:** మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ అనుబంధ 15సంఘాల యూనియన్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... కార్మికుల హక్కుల పరిరక్షణకై నిర్వహించనున్న మేడే కార్మికులందరూ పాల్గొన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిరపయ్య, జానకీరాములు, గోవిందు, సీతయ్య, శ్రీను, వీరబాబు, సుల్తాన్, రాధా, వెంకటమ్మ, గోపమ్మ, రమేష్, వీరబాబు, గోపాల్, నేపాల్‌మేస్త్రీ, నర్సింహరావు, కనకయ్య, రాజేష్, శ్రీను, రాజులు పాల్గొన్నారు.



## మలేరియా రహిత సమాజాన్ని నిర్మించాలి
### – మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్‌రాజు

**హుజూర్‌నగర్,ఏప్రిల్25,మనంన్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లింగగిరి గ్రామ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ... 2030వ సంవత్సరం నాటికి మలేరియా రహిత సమాజం నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మలేరియా వ్యాప్తి నిర్మూలన పై ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు ట్యాడీ టాపింగ్ పరీక్షలు

**హుజూర్‌నగర్,ఏప్రిల్25,మనంన్యూస్:** పట్టణంలోని శ్రీ కంతమహేశ్వర స్వామి గుడి అవరణలో మంగళవారం ఎక్సైజ్ ఎస్ఐ దివ్య ఆధ్వర్యంలో గౌడ గీత కార్మికులకు సొసైటి గుర్తింపుకార్డుల గురించి ట్యాడీ టాపింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన గీత కార్మికులందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని గుర్తింపు కార్డులు పొందాలంటే ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ట్యాడీ టాపింగ్ పరీక్షలో అర్హులు కావాలన్నారు. గుర్తింపు పొందిన కార్మికులకు భీమా సౌకర్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్ళు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ, కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ చిన్న వెంకటేశ్వర్లు, తండు ఉపేందర్, యరగాని నాగన్న, సత్యనారాయణ, వెంకటేష్, సతీష్, నాగరాజు, మల్లయ్య, మహేష్, శేఖర్, వీరస్వామి, జగన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టపల్లి గోశాలకు పశుగ్రాసం పంపిణీ

**గరిడేపల్లి, ఏప్రిల్ 25, మనం న్యూస్:** మట్టపల్లి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నర్సింహస్వామి దేవాలయం వద్ద ఉన్న గోశాలలో ఉంటున్న పశువులకు అవసరమగు పశుగ్రాసాన్ని గరిడేపల్లి మండలానికి చెందిన పలువురు దాతలు ఉచితంగా పంపిణీ చేశారు. గరిడేపల్లి గ్రామానికి చెందిన పెండెం సైదులురమణ, పెండెం వెంకటేశ్వర్లుఅనిత, మన్నెం వెంకట్‌రెడ్డి ఇందిరా, చామకూరి వీరబాబునాగలక్ష్మి, అంతయ్యవెంకటమ్మ, రెబ్బ సురేష్ పరిపూర్ణ, లక్ష్మారెడ్డినాగలక్ష్మి దంపతులు ఒక్కొక్క ట్రాక్టర్ చొప్పున మంగళవారం గోశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ పుట్ట బక్కయ్య, రాము, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ

**గరిడేపల్లి,ఏప్రిల్25,మనంన్యూస్:** బీఆర్ ఎస్ పార్టీ జెండా పండుగ వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారమని పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ శైలజరవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, వార్డుమెంబర్లు, సొసైటిసభ్యులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.




## ఘనంగా గులాభి జెండా పండుగ వేడుకలు

**చింతపల్లి ఏప్రియల్ 25(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లో గొడుకొండ్ల బీఆర్ఎస్ గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు గులాభి జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా గొడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.....ప్రజా సంక్షేమానికీ సీఎం కేసీఆర్ కట్టుబడి ఉంటూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయుటకు సీఎం కృషి ఆమోఘమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, బాదేపల్లి పులిరాజ్ గౌడ్, నిరంజన్ గౌడ్, మల్లోజుజగన్, జిట్ట జగన్, పోలేపల్లి నరేష్, బొడ్డు మధు, కట్కూరి నారాయణగౌడ్, కాశగోని యాదయ్య, ఎండి.అజీం, ఇలియాస్, గ్యార పోషయ్య, గడ్డం శేఖర్ గౌడ్, మామిడి పరమేశ్‌గౌడ్, బీరెల్లి మహేందర్, మల్లోజు గోపి, వల్లపు శ్రవణ్, అండేకార్ నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆట బొమ్మలతో విద్యనభ్యసించాలి:

**చింతపల్లి ఏప్రియల్ 25(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంతో పాటు, గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం విద్యార్థులకు పూర్వ ప్రాధమిక విద్యలో భాగంగా చిన్నారులకు బొమ్మలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి పాల్గొని మాట్లాడుతూ.....అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి టీచర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి చిన్నారులకు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు అంజలి, సల్మా బేగం, రాణీ, రజిత పాల్గొన్నారు.



## రెగ్యులైజేషన్ చేయాలంటూ ముఖ్యమంత్రికి వినతి

**గుండాల, ఏప్రిల్ 25(మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి అయినందున రెగ్యులైజేషన్ చేయాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంగళవారం రోజున పోస్టు కార్డుల ద్వారా వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పల్లె ప్రగతి వనాలు నర్సరీలు క్రిమిటోరియల్ చెత్త సేకరణ రోడ్లు మురుగు కాలువలను శుభ్రపరిపించడం వీధి దీపాల నిర్వహణ నీటి సరఫరా హరితహారం మొదలగు కార్యక్రమాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పనిని బాధ్యతగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు నిరంతరం గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మాకు రెగ్యులైజేషన్ చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ జనార్ధన్ కు వినతి పత్రం అందజేశారు

# షర్మిలను ఆరెస్టు చేయడం బాధాకరం

### వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సిద్ధగోని నవీన్ గౌడ్

చింతపల్లి ఏప్రియల్ 25(మనం న్యూస్):వైఎస్ఆర్‌పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్.షర్మిలను పోలీసులు అక్రమంగా ఆరెస్టు చేయడం బాధకరమని దేవరకొండ వైఎస్ఆర్‌పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సిద్ధగోని నవీన్ గౌడ్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రం లేకేజీ విషయంలో సీట్‌కు ఫిర్యాదు చేయడానికి వైఎస్ఆర్‌సీపీ వ్యవ స్థాపకురాలు షర్మిల వెళ్తుండగా పోలీసులు ప్రజస్వామ్య విరుద్ధంగా అక్రమంగా ఆరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటుమాడుతుండగా షర్మిల స్పందించి పోరాడుతుంటే పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఆరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగ సమస్యల కోసం అధినేత్రి పోరాటం చేస్తుంటే సీఎం కేసీఆర్, పోలీసులుకుమ్మకై రాష్ట్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తూ....ప్రజాస్వావ్యాన్ని కించపరిచేవిధంగా వ్యవరించడం తగదన్నారు.ప్రజా సంక్షేమానికీ వైఎస్ఆర్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ సుస్థిరమైన పరిపాలన కోసం ప్రజలందరూ సహకరించాలన్నారు.



# సీఎం కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల రాములు గౌడ్

**చింతపల్లి ఏప్రియల్ 25(మనం న్యూస్):** సీఎం కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల రాములు గౌడ్ అన్నారు. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు గులాభి జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రాష్ట్రంలోనీ అన్నీ వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం కేసీఆర్ ప్రభుత్వానికీ అధికారం కట్టబెట్టడానికిసిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడం కోసం కాంగ్రెస్, భాజపా నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రయోజనం ఉండదని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ముద్దం జోగయ్య గౌడ్, ఒంకేశ్వరం గోవర్ధన్ రెడ్డి, పడకంటి మల్లేష్ గౌడ్, పిట్టల రాములు, ఎం.దుర్గయ్య, పిట్టల సాయిలు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూర్ (ఎం), ఏప్రిల్ 25 (మనం న్యూస్ ):** ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు ఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు బందు సమితి జిల్లా డైరెక్టర్లు కోరే బిక్షపతి, బీసు ధనలక్ష్మి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మేడి రామ నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్ ,మండల మహిళా ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మి, బీసీ సెల్ అధ్యక్షులు తవిటి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీముద్దీన్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, మండల ఉపాధ్యక్షులు గట్టు శంకర్, కార్మిక విభాగం సెక్రటరీ జనరల్ కదిరే నవీన్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు రంగ పరశురాములు, గౌడ్ గ్రామ రైతు కోఆర్డినేటర్లు నాతి రాజు గౌడ్, నాతి స్వామి గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పాశం శేఖర్, రెడ్డి తిరుమల్ రెడ్డి, మల్లారెడ్డి మ సత్తయ్య గౌడ్, కోరే కనకయ్య, ఎలిమినేటి సత్తయ్య, గంధమల్ల జగన్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**గుండాల, ఏప్రిల్ 25(మనం న్యూస్) :** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున మండలంలోని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో పార్టీ జెండాలను ఆయా గ్రామా శాఖ అధ్యక్షులు ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మూగల శ్రీనివాస్ గడ్డమీద పండరి దార సైదులు సంజీ వేణుగోపాల్ పాల అబ్బులు పురుగుల మల్లేష్ కొమురయ్య దశరథ్రల శ్రీనివాస్ కుంచాల అంజిరెడ్డి చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**గుండాల, ఏప్రిల్ 25(మనం న్యూస్) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హైమావతి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తో గుణాత్మక మార్పు

## కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరం

## రోల్ మోడల్‌గా తెలంగాణ సంక్షేమ పథకాలు

## విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం పై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇక కాంగ్రెస్ కు చరిత్ర తప్ప భవిష్యత్ లేదు. ఈ సమయంలో యావత్ ప్రజానీకం మార్పు కోరుకుంటున్నారు.. ఆ మార్పు భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలం వంగపల్లి గ్రామంలో ఆలేరు నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా బీఆర్ఎస్ కు మద్దతు తెలుపుతుండటం శుభ పరిణామమ ని అన్నారు. ప్రజా ఆశీస్సులతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ఎనిమిదిన్నరేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణను నంబర్ వన్ గా నిలిపారని . మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, ఉచిత కరెంటు, నాణ్యమైన విత్తనాల పంపిణీ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలకు రూప కల్పన చేసి వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారు. ఒక వైపు పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు వందలాది గురుకుల పాఠశాలలు నెలకొల్పారు. అదే స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. కల్యాణ లక్ష్మీ, కంటి వెలుగు వంటి పథకాలు పేదల మనసును గెలుచుకుంది. పూర్తిగా కృష్ణ శిలలతో యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆరే నిఖ్సాన హిందువు అని అన్నారు. సాంకేతిక రంగాలను ప్రోత్సాహిస్తూ, నిరుద్యోగ సమస్యను రూపుమాపడమే లక్ష్యంగా ప్రభుత్వం కొలువుల భర్తీకి పచ్చజెండా ఊపిందని ఇలా తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా మారిందని విప్ సునీతామహేందర్ రెడ్డి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఆర్థిక లబ్దిని చేకూరుస్తున్నారు. పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా, సరైన మద్దతు ధర ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిరుద్యోగ సమస్యలను పట్టించుకోవడం లేదు రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన వాటాల పై గొంతెత్తుతే.. ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తున్నారు. కులం, మతం పేరుతో విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తుందని అన్నారు.ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికైన ప్రభుత్వాలను దింపే నీచ సంస్కృతికి బీజేపీ తెర తీసింది. కాషాయ పార్టీకి కళ్లెం వేయాలంటే పోరాటం, చైతన్య నేపథ్యం కలిగిన తెలంగాణకే సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలు కావడం లేదని, కెసిఆర్ సేవలు దేశానికి కావాలని పలువురు నాయకులు దేశ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళుతుంటే బిజెపి మాత్రం రాష్ట్రంలో మతం పేరుతో చిచ్చు పెట్టాలని చూస్తున్నారని వారికి అభివృద్ధి కంటే మతమే ముఖ్యమైన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు తుంగభాలు మదర్ డైరి చైర్మన్ శ్రీకర్ రెడ్డి మోతే బుచ్చిరెడ్డి మున్సిపల్ చైర్మన్ లు జడ్పీ జడ్పిటీసీలు ఎంపీపీలు సర్పంచులు మదర్ డైరీ డైరెక్టర్లు పాల సంఘం డైరెక్టర్లు పీ ఏసిఎస్ చైర్మన్లు టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాపూజీ గ్రంథాలయంలో 18వ రోజు అన్నదానం



**కోదాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** :బహుజన సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ఆదేశానుసారం.. అనంతగిరి మండల బీఎస్పీ అధ్యక్షుడు నూకల గోపాలస్వామి యాదవ్ కోదాడ లోని బాపూజీ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఈరోజు ముఖ్య అతిథిగా హాజరయ్యి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం నూకల గోపాలస్వామి యాదవ్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు ఇప్పుడున్న సమయాన్ని చక్కగా వినియోగించుకొని, చరవాని మరియూ సోషల్ మీడియాకు దూరంగా ఉండి,అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్న ఊరు,కన్న తల్లిదండ్రులకు,అన్నదాత శ్రీనన్నకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నలమాద హరీష్,రామినేని నరేష్,గూటి వీరబాబు,బజాజ్ రమేష్,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**మాడులపల్లి ఏప్రిల్ 25 (మనం న్యూస్ )** : భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశం మేరకు న ల్ల గొ o డ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో మాడుగులపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు, జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూనం శోభ రవి, ఎంపిటిసి కుమారుడు వెన్న శ్రవణ్ కుమార్ రెడ్డి, మాడుగులపల్లి మండల ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ చల్ల సైదిరెడ్డి, నిమ్మల వెంకట్ రెడ్డి, మల్లెపల్లి ఎంకన్న, జూకూర్ స్టాలిన్, అలుగువెల్లి మాధవరెడ్డి, అప్పల మధు పుల్లెంల సర్వయ్య, రాజశేఖర్ రెడ్డి, కోడూరు సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వ్యాస రచనల్లో కోదాడ విద్యార్థులకు ప్రతిభ



**కోదాడ ఏప్రిల్ 25మనం న్యూస్:** న్యూఢిల్లీ కి చెందిన భారత జాతీయ కళలు,వారసత్వ సంస్థ ప్రచురించే యంగ్ ఇంటాక్ పత్రిక భారతీయ గొప్ప శాస్త్రీయ కట్టడాలు అనే అంశం మీద పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్రలేఖనం పోటీలను మార్చి నెలలో నిర్వహించడం జరిగింది. దీనికి జాతీయ స్థాయిలో ఎన్నో ఎంట్రీలు వచ్చాయి.కోదాడ, కొమరబండ లోని తేజ విద్యాలయ కు చెందిన 6వ తరగతి విద్యార్థులు సిరికొండ దీక్షిత,మామిడి సాయి శ్రీరాంలు రాసినవి ఉత్తమ రచనలుగా ఎంపికై ఈ నెల ఏప్రిల్ లో ప్రచురించిన యంగ్ ఇంటాక్ పత్రికలో రావడం జరిగింది. వీరికి ఇంటాక్ సంస్థ బహుమతులుగా పుస్తకాలు, సర్టిఫికెట్ లను పంపించడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రిన్సిపల్ ఉస్తేల రమాదేవి మరియు తల్లితండ్రులు అభినందించారు.

# పల్లెపల్లెన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25(మనం న్యూస్) :** బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నాయకత్వంలో కుక్కడం గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ శాఖ అధ్యక్షుడు గుదే సత్యనారాయణ శర్మ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలు చాలా అభివృద్ధి చెందినాయి, ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి, దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అదేవిధంగా మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఘనంగా ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ పుట్టపద్మ, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు నూకపంగా సోమయ్య, కార్యదర్శి నూకపంగా రామస్వామి , అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు నకరికంటి వెంకన్న , నూకపంగా జానయ్య , అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి , మస్తాన్ అలీ , బొంగర్ల ప్రభుదాస్, ఎలుగూరి సతీష్, నల్లగంతుల వెంకన్న, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**చండూరు, ఏప్రిల్ 25(మనం న్యూస్) :** బి ఆర్ ఎస్ పార్టీ ప్లీనరీలో భాగంగా చండూరు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చండూరు పట్టణంలో మున్సిపాలిటీ అధ్యక్షులు భూతరాజు దశరథ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న , అన్నెపర్తి శేఖర్ , చిలుకూరి రాధికా శ్రీనివాసులు , సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముడిగ ఎర్రన్న యాదవ్ , టౌన్ మైనార్టీ అధ్యక్షులు లతీఫ్ పాషా, సీనియర్ నాయకులు , వార్డు అధ్యక్షులు , కార్యకర్తలు , పట్టణ ప్రజలు పాల్గొన్నారు. తదనంతరం భారీ వాహన ర్యాలీతో మునుగోడులో జరిగే నియోజకవర్గం ప్లీనరీ సమావేశానికి బయలుదేరారు.

# ఐకేపి,విఓఎ ఉద్యోగుల సమ్మె కు సంఘీభావం

**కట్టంగూర్,ఏప్రిల్ 25,(మనం న్యూస్):** కట్టంగూరు మండల కేంద్రంలో ఐకేపి , విఓఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని గత 9 రోజులు గా నిరవధిక సమ్మె చేస్తుండగా ఈ రోజు సమ్మె స్థలి వద్దకు కాంగ్రెస్ నాయకులతో వెళ్లి వారికి సంఘీభావం తెలుపగా వారు తమ డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చే వరకు మాకు అండగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు మెమరాండం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ ...కనీస వేతనం 26000/- చేయాలి.అర్హులైన విఓఎ లను సిసి లుగా పదోన్నతి కల్పించాలి.10 లక్షల సాధారణ భీమా , ఆరోగ్య భీమా వర్తింప జేయాలి .సెర్ఫ్ ఉద్యోగులుగా ఉద్యోగ భద్రత కల్పించాలి.ప్రతినెలా ఉద్యోగుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమచేయాలి.విఓఎ లకు టిఎ , డిఎ లు ఇవ్వాలి.విఓఎ లతో ఆన్ లైన్ పనులు చేయించారాదని,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కట్టంగూరు మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్ , చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్ , కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి చెరుకు సైదులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్ , చెరుకు యాదగిరి , వార్డు మెంబర్లు ఊట్కూరి శ్రీను , కాపుగంటి గోపి , రెడ్డిపల్లి స్వామి , గోగి కార్ చంద్రశేఖర్ , ఎరుకల లక్ష్మినారాయణ , బండారు ఆనంద్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో హుజూర్‌నగర్‌ను

(మొదటి పేజీ తరువాయి)

పథకం ద్వారా నిరుపేద దళితకుటుంబాల్లో వెలుగులు నింపా మన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వం హయంలో నిరాదరణకు గురైన జర్నలిస్టులకు సైతం ఇండ్ల పట్టాలు ఇచ్చి వారి కుటుంబాల్లో సంతోషాలు నింపామన్నారు. రైతుబంధు, రైతుభీమా, 24గంటల ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్లు, సీఎం రిలీఫ్‌ఫండ్, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని, ప్రతిపక్షాలు కేవలం రాజకీయ ఉనిఖి కోసమే అర్థం లేని విమర్శలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను, నాయకులను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని, మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తామన్నారు. కార్యకర్తలు నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, పట్టణ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరాంరెడ్డి, పట్టణ యువజన కమిటీ అధ్యక్షులు సోమగాని ప్రదీప్, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ములకలపల్లి రాంగోపి, కేఎల్‌ఎన్‌రావు, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కుంట ఉపేంద్రసైదులు, అమరబోయిన సతీష్, గుంజ భవాని, ఆస్మానసీర్, యరగాని గుర్వయ్య, అమరబోయిన గంగరాజు, గుండా ఫణికుమారిరామిరెడ్డి, దొంగరి మంగమ్మవీరారెడ్డి, అట్లూరి మంజూల హరిబాబు, వీర్లపాటి గాయత్రి భాస్కర్, వార్డుఇంఛార్జులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.